యావకో నారాయణో హరిః

చలిరి దాసుగారి "అమృతకంఠి" ఇంటి ముందిగిన నేను. బాంబులా పేలిన మా శ్రీమతి మన కంఠనాదమునకు పులి కేసిపైకి తేలి "ఆఁ - వచ్చె వచ్చె" అని తైలిజన్లా దడ దడలాడ్తూ పరుగెత్తి పెరట్లో యజమాని పోజిస్తూ నించున్న నా చెట్టు కింద, నా కాయ పాడిస్తూ నించున్న శ్రీమతి ముందు చేతులు కట్టుకు నించున్నాను మేస్టారి ముందు కుర్రకుంకలా.

— చెప్పేసింది; చెప్పాలిసింది నేను హించిందే చెప్పేసింది-చెప్పేయడం కాదు అర్థరించింది-

—పోడిపోతానని తెలుసు. నా ప్రకటన స్వాతంత్ర్యంగల భారతీయుర్నిగన్క- అది నాకున్న రయిట్‌గన్క- నా భావ ప్రకటనించి. వాదించి. పోడి. అమెరికాలోనిది (ఐ మీన్ జారీచేసిన) ఫర్మాన్ ని 'జీ హుకుం' అంటూ తలూంచి. నమిగన్క- వెళ్ళేది వినాయకుని గుడి గ్గనుదట్టూ అర టెంకాయ అవుల్ అదాయపాళ్ళ సమర్పించుకోటానిగ్గన్క- 'పాపం స్వాతంత్ర్యదేవికి వుదయాన్నే పూజాదికాలు నిర్వర్తించి సమర్పించిన ఫలహారాదులు. ఇంద్రభోగాదులు ఈ పాటికి అరిగిపోయినాయి కాబోలు' అని స్వగతించుకొని పైకి లా అన్నాను:

"యేమివాయ్! వెళ్ళేది గణపతి గుడి గ్గదా-మరి స్నానించి వెళ్ళొద్దూ"

"ఏవఁ బాబు! స్నానించి గీ పించి-తిన్నగా మాట్లాడలేరూ!" కళ్ళు విశాలించింది.

"అదేవిఁటోయ్ అలా క్రోధిస్తావ్! జస్ట్ మోడరేషన్-భాష పొదుపు"- కొంతింపిదాను. స్నానించినాంతరం పాచించుకయి టీ యడగ్గా ఛస్సని కసిరింది. పూజ బుట్టలో వక టెంకాయ వక డజను అరటి పళ్ళు పూలు వుంచిచ్చింది. వక రూపాయి రాను పోను రిక్షాకు (గ జే ర్ జీ కా మ ర్) పోతరం దానించుటకు-విరసి వక రూపాయి అదనయిపయిపయినా చేతుంచిగుడిగ్గెంటింది-

గుడి ముందు బహాత్ బడా క్యూ- కొండపిటి చేంతాళ్లా- కొండచిలువలా మెలికలు తిరిగి. మత్తుగా, మెత్తగా కదల్తూ కదల్లేక- ఆ క్యూలోనుంచొని వినాయకుని దర్శించి. నమస్కరించి తను సపోర్ట్ చెయ్యకపోతే మొరార్జీ ప్రధాని అయ్యేవాడు కాదనీ అది తన దయాధర్మమన్నట్లుగా చరణ్‌సింగ్ భీష్మం పు. యెన్నిక జరిగితే తానే ప్రధాని ఐవుండేవాడినని జగ్‌జీవన్‌రామ్ వింకం.

"మొరార్జీ జగ్‌జీవన్‌రామ్‌లు అభ్యర్థులుగా తయారయ్యారుగా- యిద్దరూ అర్హులే యిద్దరూ సమర్థులే యిద్దరూ యోగ్యులే- ఐనా వకరిని యెన్నుకోవాల్సి వుంది. మొరార్జీని కూచోపిద్దాం అని జేపీ కృపలా పీలు నిర్ణయిస్తే అది సమష్టి అవగాహనా! కానీ యిలాంటి విషయం యిందిరా కాంగ్రెసుకి సంబంధించినదైతే నామినేటెడ్ అనో నియంత అనో అని వుండురు. యిందిర హయాంలో రాష్ట్రాలలో ముఖ్యమంత్రులే లేరట. పెద్దపాలేళ్ళున్నారట. కావచ్చునేమో గానీ సాధ్యమైతే వీళ్ళు రోజు కూలీ నౌకర్లని వుంచుకోరు" అని శ్రీపతి అంటే. "అందుకేగా వన్ యావిల్ యాక్ రిప్లేస్ బై అనదర్ యావిల్ అన్నాను!" అన్నాడు మోహన్‌రెడ్డి.

109

శ్రీపతి. డిస్పెన్సరీలో కూర్చునే అబ్బో పిలిపించుకుని నిమ్మదిగా అడుగులు వేస్తూ బయటికొచ్చి అబ్బో యెక్కబోతూంటగా అటునుంచి ఆ వేళకి ఆ వక్కనుంచి వెడుతున్న రిక్షాలో వున్న కస్తూరి చూసి రిక్షా

రావాలంటే దెఫినెట్లీ యిట్ టేక్స్ మోర్ దేన్ టూ అవర్స్ — అబ్బో- నాలో అంతటి పేషన్స్ కలదా ? నో నహీఁ- నహీఁ- లేదు- వినాయక పోషకు (పోషితు) లైన వినాయక్ సేవక్ భక్తులు దారిన వెళుతున్న మేరే జైసే అధాభిక్తుల్లోని భక్తిని గాలి లేసి గాలించి వెలికి తీస్తున్నారు. మనోకర్షకాలైన పదాలను రువ్వుతూ విఘ్నేశ్వర దర్శనార్థం వుత్సుకుల్ని చేస్తున్నారు.

"అయ్యా! భక్తులారా! రండి- రండి- పదిపైసలు-వకేవక పదిపైసల బిళ్ళ-ప్రవేశరుసుంగా చెల్లించి సిద్ధివినాయకుని దర్శించి తరించి సిద్ధి పొందండి" అంటూ మైకులో బిగ్గరగా గోలిస్తున్నారు. ఆ గోలముందు మా శ్రీమతి ఘనకంఠ నాదం బలాదూర్- గడ్‌బిడ్ జోరుగుండ- ఆ అవాజ్‌కు. ఆ లొట్లికి సర్‌ఫరాయించింది- ఢమాక్ గరగాయింది- ధూత్తేరి- గుడికంటే ఇల్లే పదిలం- తిక్క-రేగింది- ఘుస్సావచ్చింది- పదిక్ మీదే కొబ్బరికాయను రెండుగాచెక్కలించాను - "యావకో నారాయణో హరిర్వినాయకః" అని మది స్మరించి-వక చిప్ప వక బిచ్చగాడి బొచ్చెలోవేసి. తలావకఅరటిపండు చొప్పున మిగతా బిచ్చగాళ్ళకు దానించి,అర్థ రూపాయివకడికి. పదిపైసలోకడికి ఇలా వినాయకునికి ఇవ్వవల్సిందంతా యాచక దైవాలకు దానించి - నగం కొబ్బరి చిప్పతో అరడజను అరటి పళ్ళతో (ఐమీన్ దైవ ప్రసాదంతో) కొంప చేరాను రిక్షాలో-

తలం బద్దలవుతుంటే శ్రీమతిని కేకేసి "ఏమోయ్! నేనీ రాత్రి భోజనించను. ప్లీజ్ డోంట్ డిస్టర్బ్ మీ" అని పదించితిని. పారీ వచించితిని- ముఖ పాద హస్తములు ప్రక్షాళించి మంచము నారోహించి మునుగించి నిద్రించితిని - "ఇతి శమ్".

—దేవీ కిషన్